## మాయమాటలతో మోసం చేస్తున్న కాంగ్రెస్

- చెప్పేదొకటి చేసేది మరొకటి
- గ్రామాల్లో ఇప్పటికే ప్రభుత్వంపై తిరుగుబాటు
- బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- కోనరావుపేటలో పార్టీ కార్యాలయం ప్రారంభం, కార్యకర్తలతో సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, జనవరి 24: కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటని, మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తోందని వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ, ఎన్నికలకు ముందు అలవిగాని హామీలిచ్చి, పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. పథకాల పేరిట గ్రామ సభలు నిర్వహిస్తూ కాలయాపన చేయడం తప్ప చేసిందేమీలేదని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి పనులు తప్ప ఇప్పటి వరకు అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. మల్కపేట రిజర్వాయర్‌లో గతంలో రెండు మోటర్ల ద్వారా 1 టీఎంసీ నీటిని నింపితే ప్రస్తుతం 0.2 టీఎంసీ నింపి ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వం చెబుతున్న మాటలను గ్రామాల్లో నమ్మడం లేదని, ఇప్పటికే తిరుగుబాటు ఆరంభమైందన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. భవిష్యత్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతూ, అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య, సంకినేని రామ్మోహన్‌రావు, సీనియర్ నేతలు రాఘవ రెడ్డి, చంద్రయ్య, గోపు పరశురాములు, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ కార్యకర్తలు

## విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

ఇల్లంతకుంట, జనవరి 24 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ తహసీల్దార్ ఫారుఖ్, ఎంపీడీవో శశికళ, ఇంచార్జీ ఎంపీవో సంధ్య తోపాటు పలు పాఠశాలల క్రీడాకారులు ఉన్నారు.



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేటీఆర్



సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కేటీఆర్

# ప్రారంభోత్సవాలు.. సన్మానాలు

- సిరిసిల్లలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటన
- అభివృద్ధి పనులకు భూమిపూజ

సిరిసిల్ల టౌన్, జనవరి 24: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం సిరిసిల్లలో పర్యటించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రాంచందర్ నిధులతో పలు వార్డుల్లో కేటాయించిన అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో మల్లన్న ఆలయం వద్ద రూ.8లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ పోచవేని సత్యతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా 9వ వార్డు పరిధిలో రూ.10లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, కల్వర్టు పనులకు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణతో కలిసి కొబ్బరికాయ కొట్టారు. 21వ వార్డులో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు ఎలుక వెంకన్న, 34వ వార్డులో రూ.6లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ పనులను స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తనతో కలిసి ప్రారంభించారు. 22వ వార్డులో పర్యటిస్తున్న సమయంలో చిన్నారులు కేటీఆర్‌తో కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు. అక్కడే ఉన్న ఓ మహిళ వద్ద నుండి చిన్నారిని కేటీఆర్ ఎత్తుకుని ఫొటోలు దిగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. 9వ వార్డు పరిధిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



22వ వార్డులో చిన్నారిని ఎత్తుకున్న కేటీఆర్



వేములవాడ మున్సిపల్ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

### ఆత్మీయ సత్కారం..

వార్డులల్లో అభివృద్ధి పనుల ప్రారంభించిన అనంతరం తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల, వేమువాడ మున్సిపల్ పాలకవర్గాలకు ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయా పాలకవర్గాల చైర్‌పర్సన్‌లతోపాటు కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, సత్తార్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

### వంద శాతం మౌలిక వసతులు కల్పించాం



కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో సిరిసిల్ల మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేశాం. కోట్లాది రూపాయల నిధులతో పనులు జరిగాయి. గత పదేండ్ల కిందటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నడూ జరగని అభివృద్ధి జరిగింది. ప్రజలకు వందశాతం మౌలిక వసతులు కల్పించినం.

- జిందం కళ, మున్సిపల్ చైర్‌పర్సన్(సిరిసిల్ల)

### పార్టీలకతీతంగా అభివృద్ధి చేశాం



కేటీఆర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, చెన్నమనేని రమేశ్‌బాబు సహకారంతో వేములవాడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో పనులు చేశాం. ప్రభుత్వం మారిన సమయంలో అవిశ్వాసం పెట్టే అవకాశాలు ఉన్న సందర్భంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు అందించిన సహకారం మరిచిపోలేం.

- రామతీర్థపు మాధవి, మున్సిపల్ చైర్‌పర్సన్ (వేములవాడ)

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

PLOT FOR SALE

★ Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189


## వేములవాడ ఏరియా దవాఖానను సందర్శించిన కేంద్ర బృందం



వేములవాడ దవాఖాన ఎదుట కేంద్ర బృంద సభ్యులు

వేములవాడ, జనవరి 24: పాపులేషన్ రీసెర్చ్ సెంటర్‌కు చెందిన కేంద్ర వైద్య బృందం సభ్యులు వేములవాడ ప్రాంతీయ దవాఖానను శుక్రవారం సందర్శించారు. హాస్పిటల్‌లో రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బృందం నుంచి డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ డాంగ్, దవాఖాన సూపరంటెండెంట్ డా. పెంచలయ్య, డా.సుభాషిణి,నర్సింగ్ సూపెరిండెంట్లు అంజమ్మ, సుందరి, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్‌తో ఆర్టీసీ బస్సు టైర్ పంక్చర్



బస్సు టైర్ పంక్చర్ కావడంతో వేచి ఉన్న ప్రయాణికులు

ముస్తాబాద్, జనవరి 24 : సిరిసిల్ల నుంచి ముస్తాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సు ఓవర్ లోడ్ కారణంగా మండలంలోని తుర్కపల్లి గ్రామం వద్ద శుక్రవారం టైర్ పంక్చర్ అయి నిలిచిపోయింది. బస్సులో దాదాపు 60 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. బస్సులు మళ్లీ లేకపోవడంతో దాదాపు రెండు గంటల వరకు ప్రయాణికులు రోడ్డుపై ఇబ్బంది పడ్డారు. ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీ అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

## పాఠశాలలో నమూనా ఎన్నికలు




కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నమూనా ఎన్నికలో ఓటు వేస్తున్న విద్యార్థులు

రుద్రంగి, జనవరి 24: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఇ లాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు ఓటు విలువ తెలుస్తుందని ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు పేర్కొన్నారు. ఇక్కడ కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, స్కూల్ డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, పడాల సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# గ్రామ సభల్లో రసాభాస

- పలుచోట్ల అధికారులను నిలదీసిన ప్రజలు
- కాంగ్రెస్ కార్యకర్తల జోక్యంపై మండిపాటు



ఎల్లారెడ్డిపేట: అధికారులను పథకాల గురించి అడిగితే గొడవ పడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 24: గ్రామసభలో బొప్పాపూర్, రాజన్నపేటలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, రైతు భరోసా కట్ అయినవారు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీ పెట్టుకున్న అందరి పేర్లు చదవగా, నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరైతే గ్రామంలో అర్జీ పెట్టుకున్న వారందరికెలా వస్తాయని అసలు మంజూరైంది ఎంతమందికని అధికారులను ప్రజలు నిలదీశారు. రేషన్ కార్డుల్లో తమ పేరెందుకు రాలేదని కార్డు రానివారు అధికారులను నిలదీశారు. ఆ సమయంలో అక్కడున్న కాంగ్రెస్ కార్యకర్తలు పలుమార్లు జోక్యం చేసుకునే ప్రయత్నం చేయగా, అధికారులను అడుగుతుంటే మీరెందుకు అడ్డుతగులుతున్నారని ప్రజలు కాంగ్రెస్ శ్రేణుల మీదికి దూసుకెళ్లారు. పోలీసులు ఇరు వర్గాలను శాంతింప జేశారు. కాగా, బొప్పాపూర్ గ్రామ సభను ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. సభ నిర్వహణ లబ్ధిదారుల పేర్ల వెల్లడిపై ఆర్ఐ సంతోష్‌కు పలు సూచనలు చేశారు.



ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



బొప్పాపూర్‌లో గ్రామసభ వివరాలను తెలుసుకుంటున్న ఎస్పీ అఖిల్ మహాజన్

కోనరావుపేట, జనవరి 24: మండలంలోని పల్లిమక్త, ఏగ్లాస్‌పూర్, మామిడిపల్లి, కొలనూర్ గొల్లపల్లి గ్రామాల్లో నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా ఆర్థికంగా ఉన్నవారికే ఇండ్లు కేటాయించారని పలువురు నేతలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పథకాల ఎంపికలో లబ్ధిదారులను ఏవిధంగా గుర్తించారో చెప్పాలని ప్రశ్నించారు. అర్హులైన వారికి పథకాలను అందించకుండా కాంగ్రెస్ నేతల పేర్లను జాబితాలో చేర్చి పథకాలు అందించడం సరికాదన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్రరావు
- చిరుత సంచారంపై అడవిలో గాలింపు



చిరుత సంచారంపై అడవిలో గాలిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది

చందుర్తి, జనవరి 24: జగిత్యాల జిల్లా కొండాపూర్ గ్రామంలో పెద్దపులి సంచా రం కలకలం రేపుతోంది. గ్రామానికి చెం దిన రైతు గుండు బాబు ఆవుపై గురువారం తెల్లవారుజామున దాడి చేసినట్లు గు ర్తించి సంబంధిత అధికారులకు సమాచా రమిచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా రేంజ్ పరిధిలోని తిమ్మాపూర్, రామన్నపేట, చందుర్తి గ్రామాల అటవీ శివారులో చిరుత సంచరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూ టీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్రావు తెలిపారు. రాత్రి సమయాల్లో రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాం తంలోకి వెళ్లకుండా చాటింపు వేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. చిరుత పులి కనిపిస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని, దానికి ఎలాంటి హాని తలపెట్టొద్దని హెచ్చరించా రు. ఇక్కడ ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఆర్టీసీ డ్రైవర్స్‌డే

- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్, డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు

కలెక్టరేట్, జనవరి 24 : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్స్‌డే దినోత్సవాన్ని సిరిసిల్ల ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్టీసీ డ్రైవర్లకు సిద్ధార్థ స్కూల్ యాజమాన్యం తరపున విద్యార్థులతో సిరిసిల్లలోని పాత బస్టాండ్‌లో కేక్ కట్ చేసి పుష్పాలు అందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్ మాట్లాడుతూ, బైకులు అతివేగంగా నడవపవద్దని తల్లిదండ్రులకు తెలుపాలని విద్యార్థులకు సూచించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాశరావు, సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ జే సుధాకర్, ఆర్టీసీ అధికారులు సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, వేణు, నర్సయ్య, భీముడు, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, ట్రాఫిక్ సూపర్‌వైజర్ రామకృష్ణ, రామ్ రెడ్డి, మల్లేశ్, శేఖర్, ఉద్యోగులున్నారు.

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఇల్లంతకుంట, జనవరి 24 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడానికి కృషి చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పత్తికుంట పల్లి గ్రామంలో గ్రామ సభకు అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ సభలో ప్రకటించిన పేర్లు తుది జాబితా కాదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫారుఖ్, ఎంపీడీవో శశికళ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేశ్, ఏఈవో అర్చన, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### గ్రామ సభలను కాంగ్రెస్ సభలుగా మర్చారు..

ఇల్లంతకుంట, జనవరి 24 : గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా గ్రామ సభల పేరుతో కాంగ్రెస్ పార్టీ సభలు నిర్వహిస్తున్నదని బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రతి గ్రామంలో అధికారులను పక్కనబెట్టి మైక్ లాక్కుని వారే అధికారం చలాయించడం ఎవరైనా ప్రశ్నిస్తే పోలీసులు అడ్డుకోవడం గూండా రాజకీయాలకు ఇది నిదర్శనంగా మారిందని పేర్కొన్నారు. పత్తికుంట పల్లిలో ఎమ్మెల్యే ఉన్నా కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ పూర్తిస్థాయి ఆధిపత్యం చలాయించాడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. లబ్దిదారులను ఎంపిక చేశామని వారి పేర్లు చదవడం ప్రజలు తిరగబడడంతో ఇది పూర్తి ఫైనల్ కాదని ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

### లైంగిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

ఇల్లంతకుంట రూరల్, జనవరి 24: మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన వెదిరె పరశురాం (34) కరీంనగర్‌కు చెందిన ఓ మహిళపై లైంగిక దాడి చేయగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు పరశురాం భార్యను హత్య చేసిన కేసులో కరీంనగర్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడన్నారు. అదే జైలులో కరీంనగర్‌కు చెందిన ఓ మహిళ పరిచయమైందరు. ఆ మహిళ జైలు నుంచి బయటకు రావడం, నిందితుడు పరశురాం కూడా గత నెల 24న పెరోల్‌పై స్వగ్రామానికి వచ్చాడన్నారు. ఈనెల 20న కరీంనగర్‌కు వెళ్లిన పరశురాం మహిళను తనతో శారీరకంగా కలవాలని, లేదంటే మార్ఫింగ్ చేసిన ఫొటోలు కుటుంబ సభ్యులకు చూపెడతానని బెదిరించి అనంతగిరికి తీసుకెళ్లాడన్నారు. అక్కడ మూడు రోజులపాటు పరశురాం బాధితురాలిపై లైంగిక దాడి చేశాడని, మరుసటి రోజు బాధితురాలిని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని మండలంలోని పెద్దలింగాపూర్ వైపు వెళ్లగా పెట్రోల్ బంక్ వద్ద ఉన్న స్థానికులను చూసి బాధితురాలు అరవడంతో నిందితుడు పరశురాం మహిళను అక్కడే వదిలి పారిపోయాడన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడు పరశురాంను అనంతగిరి శివారులో పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మొగిలి తెలిపారు.

### రేషన్‌కార్డు కోసం వస్తే పర్సు కొట్టేసిన దొంగలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 24: రేషన్ కార్డు కోసం గ్రామసభకు వస్తే దొంగలు ఒక వ్యక్తి పర్సు కొట్టేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బొప్పాపూర్‌కు చెందిన తమ్మనవేణి రాజయ్య బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లిపోగా అధికారులు రేషన్ కార్డులో పేరును తొలగించారు. దీంతో ఇది వరకే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోగా శుక్రవారం రేషన్‌కార్డు కోసం గ్రామసభకు వచ్చాడు. ఉన్నట్లుండి కాంగ్రెస్, ఇతర పార్టీ నాయకుల మధ్య గొడవ మొదలై తోపులాట జరిగింది. ఇదే అదనుగా భావించిన దుండగులు రాజయ్య ప్యాంటు జేపులో ఉన్న పర్సు కొట్టేసినట్లు తెలిపాడు. అందులో రూ.6వేలు ఉన్నాయని వాపోయాడు.